# UTF

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

UTF Chittoor

### 2011-12 ఆర్థిక సం॥ ఆదాయపు పన్ను లెక్కింపు.

2011-12 ఆర్థిక సం॥ నకు సంబంధించి (01-04-2011 నుండి 31-03-2012 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవలసిన ఆదాయపు పన్ను లెక్కింపు విధానము పరిశీలిద్దాము.

**I. వేతనాదాయంగా పరిగణించే అంశాలు :**

1. మూలవేతనము, డి.ఎ, హెచ్.ఆర్.ఎ, సి.సి.ఎ, ప్రోత్సాహిక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్. 2. వేతనబకాయిలు, వేతనఅడ్వాన్స్, 3. పెన్షన్ 4. సరెండర్ లీవు. 5 . బోనస్.

**II. వేతనాదాయంగా పరిగణించ బడని అంశములు :**

1.గ్రాట్యూటీ, 2. కమ్యూటెడ్ పెన్షన్, 3. యల్.టి.సి, 4. ఫి.యఫ్ నుండి చెల్లింపులు, 5. టూర్/ట్రాన్స్‌ఫర్ టి.ఎ., డి.ఎ., 6. రిటైరైన తదుపరి సంపాదిత, అర్థజీతపు సెలపు నగదు, 7. కన్వేయన్స్ అలవెన్స్, 8. మెడికల్ రీయింబర్స్ మెంట్, 9. ఎడ్యుకేషన్ అలవెన్స్.

**III. మినహాయింపు/తగ్గింపు లభించే అంశాలు :**

1. హెచ్.ఆర్.ఎ : సెక్షన్ 10 (13 ఎ): 1. వాస్తవంగా పొందిన హెచ్.ఆర్.ఎ (బి) వేతనంలో 10 శాతం కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె (చెల్లించిన అద్దె – ములవేతనం+డిఎలో 10%) (సి) వేతనంలో 40 శాతం ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది. గమనిక : స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్.ఆర్.ఎ మినహాయింపు వర్తించదు. హెచ్.ఆర్.ఎ నెలకు రూ. 3000/- ల పైన ఉంటే రశీదు జతపరచాలి.

2. వృత్తిపన్ను : (సెక్షన్ 16) : ఉద్యోగి ఆ సం॥లో వృత్తి పన్నుగా చెల్లించిన మొత్తము ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

3. గృహ నిర్మాణ అప్పు : (సెక్షన్ 24) : గృహనిర్మాణమునకు అప్పుతీసుకొని స్వంతంగా నివాసమున్నచో చెల్లించిన వడ్డీ రూ. 30,000లు వరకు మినహాయింపు కలదు. 01-04-1999 తర్వాత లోను తీసుకొని, లోను తీసుకున్న మూడు సంవత్సరముల లోపు గృహ నిర్మాణం/ కొనుగోలు చేసివుంటే 1,50,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చును. మరమ్మతులు కొరకు లోను తీసుకొని వుంటే ఈ మినహాయింపు వర్తించదు.

4. సెక్షన్ 80సి క్రింద తగ్గింపులు : 1) ఎల్.ఐ.సి, జి.ఐ.యస్, పిఎఫ్, ఎన్.ఎస్.సి, యూలిప్స్, అనుమతించిన మ్యూచువల్ ఫండ్ యూనిట్స్, పెన్షన్ ఫండ్, పి.పి.ఎఫ్, పి. ఎల్.ఐ కు చెల్లించిన ప్రీమియం/చందా. 2) గృహనిర్మాణమునకు తీసుకున్న అప్పు తీర్చుటకు చెల్లించిన అసలు. 3) ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు, 4) పోస్టాఫీసు లేదా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సం॥ ఫిక్స్‌డ్ చేసిన టర్మ్‌డిపాజిట్లు. 5) సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం 2004.

5. సెక్షన్ 80సిసిసి : ఎల్.ఐ.సి / కేంద్రప్రభుత్వం గుర్తించిన పెన్షన్ స్కీమ్ కు చెల్లించిన కంట్రిబ్యూషన్.

6. సెక్షన్ 80 సిసిడి : నూతన పెన్షన్ స్కీమ్‌కి (కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్)వేతనంలో చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్.

గమనిక :- పై తెలిపిన 4,5,6 లకు చెందిన 80సి, 80 సిసిసి, 8సిసిడి సెక్షన్‌ల క్రిందకలిపి మొత్తం 1 లక్ష గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

7. 80సిసిఎఫ్ :- పై తెలిపిన లక్షకు అదనంగా అనుమతించిన దీర్ఘకాలిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లలో పెట్టిన పెట్టుబడి రు. 20,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

8. విరాళములు 80జి :- ముఖ్యమంత్రి / ప్రధాన మంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100%కు, అనుమతించిన మత/స్వచ్ఛంద సంస్థలకు/ రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలలో 50%కు ఆదాయము నుండి మినహాయింపు లభిస్తుంది.

9. వైద్యఖర్చులు : సెక్షన్ 80డిడిబి :- ఉద్యోగి స్వంత /ఆధారితుల తీవ్ర రోగాల చికిత్స కై చేసిన వాస్తవ ఖర్చులో రు. 40,000/-ల వరకు (60 సం॥ దాటిన వారికి 60,000/-లు) మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10 (ఐ) ఫారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పి.జి. డిగ్రీ కలిగిన న్యూరాలజిస్టు, అంకాలజిస్ట్, హెమటోలజిస్ట్, యురాలజిస్ట్, ఇమ్యూనోలోజిస్టు లేదా స్పెషలిస్ట్ డాక్టర్ ధృవ పత్రము జతచేయాలి.

గమనిక: పై తెలిపిన 8వ అంశములోని 80 జి సెక్షన్‌లో 50% మినహాయింపు వర్తించే విరాళముల మినహాయింపు, 9వ అంశములో (సెక్షన్ 8డిడిబి) మినహాయింపులు డిడిఓ లు చేయరాదని ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. జులై నెలలో ఐ.టి. డిపార్ట్‌మెంట్‌కు దాఖలు చేసే రిటర్న్‌లో పై అంశములను చూపి మినహాయింపు కోరితే దాని తాలుకు చెల్లించిన పన్ను రిఫండ్ చేయబడుతుంది.

10. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం :- (సెక్షన్ 80డి) : ఉద్యోగి, స్వంత / ఆధారితులకై చెల్లించిన ప్రీమియం మొత్తం 15,000/- ల వరకు,

తల్లిదండ్రులకు చెల్లించిన మొత్తం అదనంగా 15,000/- (సీనియర్ సిటిజన్స్ అయితే 20,000) ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

11. వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు :- (సెక్షన్ 80యు) వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40% వైకల్యం గల వారికి 50 వేలు, 80% కన్నా ఎక్కువ వైకల్యము కల వారికి 1 లక్ష వరకు మినహాయింపు వర్తిస్తుంది.

12. వికలాంగులైన ఆధారితుల ఖర్చు :- (సెక్షన్ 80 డిడి) :- మానసిక / శారీరక వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ, పోషణకై చేసిన ఖర్చులను రు. 50,000/-ల వరకు మినహాయింపు లభిస్తుంది.

13. విద్యారుణం :- (సెక్షన్ 80ఇ) ఉద్యోగి, భార్య/భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 8 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటి వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**IV పన్నురేట్లు :-**

పైన తెలిపిన III అంశములోని 1 నుండి 13 అంశము వరకు మినహాయింపులన్నీ మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించ దగిన ఆదాయం Taxble Income ) నకు క్రింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| వరుస సంఖ్య | పన్నువిధించ దగిన ఆదాయం | పన్ను | |
|---|---|---|---|
| | | 60 సం॥లోపు స్త్రీలకు | 60 సం॥లోపు పురుషులకు |
| 1 | 1,80,000/- | లేదు | లేదు |
| 2 | 1,80,000/- నుండి 1,90,000/-ల వరకు | లేదు | 1,80,000/- లు దాటిన ఆదాయం పై 10% |
| 3 | 1,90,000 నుండి 5 లక్షల వరకు | 1,90,000 లుదాటిన ఆదాయం పైన 10% | -డిటో- |
| 4 | 5 లక్షల నుండి 8 లక్షల వరకు | 31000+5 లక్షలు దాటిన ఆదాయం పై 20% | 32000+5 లక్షలు దాటిన ఆదాయం పై 20% |
| 5 | 8 లక్షలపైన | 91000+8 లక్షల దాటిన ఆదాయం పై 30% | 92000+8 లక్షలు దాటిన ఆదాయం పై 30% |

గమనిక : 60 సం॥ వయస్సు దాటిన వారికి 2.5 లక్షల వరకు, 80 సం॥ వయస్సు దాటిన వారికి 5 లక్షల వరకు పన్నులేదు

**V పన్నుచెల్లించ వలసిన విధానం :**

డ్రాయింగ్ అధికారులు రాబోవు సంవత్సర కాలానికి ముందుగానే చెల్లించ వలసిన పన్నును అంచనావేసి, ప్రతి నెల జీతపు బిల్లులో మినహాయించాలి. ప్రతి మూడు నెలలకు ఒక సారి అక్వార్టర్‌కు చెల్లించిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో ఫారం 24Q ను సమర్పించాలి. మార్చి, ఏప్రిల్, మే మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జూలై 15 లోపు, జూన్, జులై, ఆగష్టు మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును అక్టోబర్ 15 లోపు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జనవరి15 లోపు, డిశంబర్, జనవరి, ఫిబ్రవరి మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును మే 15 లోపు 24Q ఆన్‌లైన్ లో సమర్పించాలి. ఇది పూర్తిగా డ్రాయింగ్ అధికారుల బాధ్యత ఫారాలు పంపడానికి టిన్ ఫెసిలిటీ సెంటర్లను ఉపయోగించుకొనవచ్చు.

**VI సమర్పించవలసిన ఫారాలు :**

డ్రాయింగ్ అధికారులు ప్రతి క్వార్టర్‌కు 24Q ను సమర్చించాలి ప్రతి ఉద్యోగి ఫారం 16 ను పిబ్రవరి నెల జీతాబిల్లులతో పాటు ట్రెజరీ అధికారులకు సమర్పించాలి.

5 లక్షల పైన ఆదాయం కలవారు జులై 31 లోపు తప్పనిసరిగా Sahaj ఫారంలో ఆదాయపు పన్ను శాఖకు రిటర్న్ సమర్పించాలి. 5 లక్షల లోపు ఆదాయం వున్న వారు కూడా రిఫండ్ రావలసిన పన్ను ఉంటే ఈ ఫారం సమర్పిస్తే అదనంగా చెల్లించిన పన్ను రిఫండ్ చేస్తారు.

గమనిక :- 1. ప్రతి ఉద్యోగి పాన్ నెంబరు, ప్రతి డిడిఓ, టాన్ నెంబరును కలిగి వుండాలి.

2. ముందు సంవత్సరాలకు సంబధించి ఏవైనా అరియర్స్ డ్రా చేసి వున్నచో ఫారం 10ఇ సమర్పించి మినహాయింపు పొందవచ్చు.

3. జీతపు బిల్లులో మినహాయింపు కాకుండా చలానా ద్వారా పన్ను చెల్లించెటప్పుడు చలానా నెం : 281 ఉపయోగించాలి. మేజర్ హెడ్ 021, మైనర్ హెడ్ 200 గా నమోదు చేయాలి.

ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

UTF Chittoor